# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

వరంగల్ | ఆదివారం-31- ఆగస్టు - 2025 | సంపుటి : 3 | సంచిక : 95 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


### కాళేశ్వరం తప్పు జరిగింది కాబట్టే

## కేసీఆర్ భయపడుతున్నారు

- కాళేశ్వరం నివేదికపై చర్చకు కేసీఆర్ రావాలన్న మంత్రి కోమటిరెడ్డి
- సభకు హాజరుకాకపోతే తప్పును అంగీకరించినట్లేనని వ్యాఖ్య
- నేటి నుంచి అసెంబ్లీలో కాళేశ్వరంపై చర్చ జరగనున్నట్లు వెల్లడి
- కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ఫైర్

హైదరాబాద్,ఆగస్టు30(తెలంగాణ ముచ్చట్లు):

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై రేపటి నుంచి శాసనసభలో చర్చ జరగనుందని, ఈ చర్చకు కేసీఆర్ తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ సభకు రాకపోతే కాళేశ్వరం విషయంలో జరిగిన తప్పును స్వయంగా అంగీకరించినట్లే అవుతుందని అన్నారు. కాళేశ్వరం అంశంలో తప్పు జరిగింది కాబట్టే కేసీఆర్ భయపడుతున్నారని కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు.


మిగతా 2లో



### అల్లు రామలింగయ్య సతీమణి కనకరత్నమ్మ కన్నుమూత

- పాడె మోసిన చిరంజీవి, అల్లు అర్జున్
- కోకాపేటలో అంత్యక్రియలు

2లో







### నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పోరాటం చేసిన

# మహనీయుడు సుధాకర్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించి శాశ్వత గౌరవ నిర్ణయం తీసుకుంటాం

ప్రజల్లో చైతన్యం నింపిన నేతలకు గుర్తింపునిచ్చే దిశగా ప్రభుత్వ సంకల్పం

విపరీత పోకడలకు వ్యతిరేకంగా ఐక్య కార్యాచరణ అవసరమని సీఎం పిలుపు



హైదరాబాద్,ఆగస్టు30(తెలంగాణ ముచ్చట్లు):

హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నమ్మిన సిద్ధాంతం కోసం ఆరడుగుల బీడులో చివరి శ్వాస వరకు 65 ఏళ్లు నిరంతర పోరాటం చేసిన సుధాకర్ రెడ్డి పేరు చరిత్రలో శాశ్వతంగా నిలిచేలా రాష్ట్ర మంత్రివర్గంలో ఒక మంచి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "సిద్ధాంతాలను చెప్పడం ఒక్కటే గొప్ప కాదు, వాటి కోసం జీవితాంతం అంకితభావంతో నిలబడటం అరుదైన విషయం. సుధాకర్ రెడ్డి జీవితమే దానికి సాక్ష్యం. వారు మోసిన జెండా, వారు నమ్మిన సిద్ధాంతం వారికి ఎప్పటికీ గౌరవం తెచ్చిపెట్టింది" అని పేర్కొన్నారు. ప్రజలతో గుర్తింపబడిన మహనీయుల పేర్లు రాష్ట్రంలో శాశ్వతంగా నిలవాలనే ఆవశ్యకత ఉందని ఆయన గుర్తుచేశారు. అందుకే తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు, కోఠి మహిళా విద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు,

మిగతా 2లో

## పదేండ్లు లేని సమస్య ఇప్పుడెందుకు వచ్చింది

- వరదల మీద మాట్లాడుదాం అంటే..
- బురద రాజకీయాలు మాట్లాడుకుందాం అంటున్నారు
- రెండే రోజులు అసెంబ్లీ జరిపి కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోవాలని చూస్తుంది
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



హైదరాబాద్,ఆగస్టు30(తెలంగాణ ముచ్చట్లు):

వరదల మీద మాట్లాడుదామని అంటే.. వరదలు ప్రాధాన్యత కాదు బురద రాజకీయాలు మాట్లాడుకుందామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటున్నదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రెండే రోజులు అసెంబ్లీ జరిపి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోవాలని చూస్తుందని ఆయన ధ్వజమెత్తారు. బీఏసీ సమావేశం నుంచి వాకౌట్ చేసిన హరీశ్‌రావు.. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు. వరదలు, ఎరువుల మీద చర్చించాలని బీఏసీ సమావేశంలో మేం కోరాం. కానీ ఆ రెండిరటి మీద చర్చించరట. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేశాం. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది. వరదలు, యూరియా కొరతపై మాట్లాడాలని బీఆర్ఎస్ ప్రతిపాదించింది. ఈ రెండు అంశాలపై మాట్లాడాలని మేం కోరాం. వీటితో పాటు గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేక వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. అంటు రోగాల మీద, గురుకులాల్లో కనీస సౌకర్యాలపై, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై,

మిగతా 2లో

## అల్పపీడనం ప్రభావం.. మళ్లీ భారీ వర్షాలు..!

- సెప్టెంబర్ 3వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ వర్షా లు కురిసే అవకాశం ఉందని అంచనా
- హెచ్చరించిన వాతావరణశాఖ

హైదరాబాద్,ఆగస్టు30(తెలంగాణ ముచ్చట్లు):

తెలంగాణలో రాగల నాలుగు రోజులు భారీ వర్షాలు కొనసాగుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. గత వారంలో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. వరదలు ముంచెత్తగా జనజీవనం అస్తవ్యస్తమైంది.

మిగతా 2లో



## మీ నాటకాలు ఆపండి..

- బీఆర్ఎస్ నేతలపై మంత్రి తుమ్మల ధ్వజం
- రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు యూరియా కొరతపై ఆందోళన చేస్తున్నరు
- యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వం కారణమా? లేక కేంద్ర ప్రభుత్వమా..

2లో



## గణపతి బప్పా మోరియా, కావాలయ్యా యూరియా

- యూరియా కొరతపై బీఆర్ఎస్ ఆందోళన
- గణపతి బప్పా మోరియా, కావాలయ్యా యూరియా అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదం
- రైతుల సమస్యలపై మాట్లాడే ఆలోచన ప్రభుత్వం చయడం లేదు

హైదరాబాద్,ఆగస్టు30(తెలంగాణ ముచ్చట్లు):

తెలంగాణలో అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో బీఆర్ఎస్ యూరియాపై ఆందోళన చేపట్టింది. అసెంబ్లీ సమావేశాలకు ముందు గన్‌పార్క్‌కు వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెంటనే యూరియా సరఫరా చేయాలంటూ నినాదాలు చేశారు.

మిగతా 2లో



### సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు

## రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం

- సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం
- ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ




హైదరాబాద్,ఆగస్టు30 (తెలంగాణ ముచ్చట్లు):

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెరదింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది.

మిగతా 2లో

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: పొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## సిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు

**హైదరాబాద్,ఆగస్టు30(తెలంగాణ ముచ్చట్లు) :**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు శాసనసభ చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఆయన సర్వీసును ప్రభుత్వం మరో ఏడు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఈ మర్యాదపూర్వక భేటీ జరిగింది.

## కాళేశ్వరం తప్పు జరిగింది కాబట్టే కేసీఆర్ భయపడుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ఆ భయంతోనే ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారని ఆరోపించారు. ''అసెంబ్లీకి రావాల్సిందే..తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే'' అని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ సభకు వచ్చి చర్చలో పాల్గొని, ప్రభుత్వ ఆరోపణలకు జవాబివ్వాలని సవాల్ విసిరారు. మరోవైపు, తెలంగాణ శాసనసభ సమావేశాల్లో భాగంగా దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పట్ల సంతాప తీర్మానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా, గోపీనాథ్ విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుగ్గా ఉండేవారని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా, శాసనమండలిలో మాజీ ఎమ్మెల్సీలు రత్నాకర్, రంగారెడ్డి మృతి పట్ల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టి నివాళులర్పించారు.



## అల్లు రామలింగయ్య సతీమణి కనకరత్నమ్మ కన్నుమూత

**హైదరాబాద్,ఆగస్టు30(తెలంగాణ ముచ్చట్లు) :**
ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన మాతృమూర్తి, దివంగత నటుడు అల్లు రామలింగయ్య భార్య అల్లు కనకరత్నమ్మ (94) శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె, తన నివాసంలోనే కన్నుమూశారు. ఆమె అంత్యక్రియలు కోకాపేటలోని ఫామ్‌హౌస్‌లో జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఓ భావోద్వేగ దృశ్యం అందరినీ కదిలించింది. మెగాస్టార్ చిరంజీవి తన అత్తమ్మ కనకరత్నమ్మ పాడెను భుజాలపై మోశారు. అల్లు అర్జున్ తో కలిసి ఆయన కనకరత్నమ్మ



పాడెను మోశారు. రామ్ చరణ్ కూడా అక్కడే ఉండి, అంత్యక్రియల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఉదయమే అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్న చిరంజీవి, రామ్ చరణ్ అల్లు కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది.
గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు, ఇటీవలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు.




మరోవైపు సెప్టెంబర్ 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుంది.

### నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పోరాటం చేసిన

# మహనీయుడు సుధాకర్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్‌కి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ప్రతిష్ఠ కూడా ప్రజల్లో చైతన్యం నింపే ప్రయత్నమేనని తెలిపారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ జిల్లా సమాజానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన సురవరం ప్రతాప రెడ్డి, బూర్గుల రామకృష్ణారావు, జైపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి వంటి మహనీయుల పేర్లు ఎప్పటికీ నిలుస్తాయని అన్నారు. సుధాకర్ రెడ్డి గౌరవం కేవలం ఆలంపూర్ నియోజకవర్గానికి పరిమితం కాకుండా రాష్ట్ర స్థాయిలో ఉండేలా శాశ్వత గుర్తింపునకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.



ప్రస్తుత కాలంలో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పెరుగుతున్న ప్రతికూల ధోరణులను అడ్డుకోవడానికి ఐక్య కార్యాచరణ అవసరమని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల ప్రాథమిక హక్కులను రక్షించడం, చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మించడం ద్వారా సుధాకర్ రెడ్డి వంటి నాయకుడికి నిజమైన నివాళి అర్పించినవారమవుతామని అన్నారు.
ఈ సంస్మరణ సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సురవరం విజయలక్ష్మి, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, నాయకులు కె. నారాయణ, కేవీపీ రామచందర్ రావు, రామకృష్ణ, శాసనసభ్యుడు కూనంనేని సాంబశివ రావుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, కమ్యూనిస్టు నాయకులు పాల్గొన్నారు.

## పదేండ్లు లేని సమస్య ఇప్పుడెందుకు వచ్చింది

(మొదటి పేజీ తరువాయి)

ఫోర్త్ సీటి పేరు మీద జరుగుతున్న అక్రమాలు..సీఎం కుటుంబ సభ్యుల పాత్రపై, ధాన్యం కుంభకోణంపై.. బాధ్యులపై, ప్రభుత్వ ఉద్యోగుల టీఏ, డీఏలు, పీఆర్సీపై, గోదావరి బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, హైడ్రా కూల్చివేతలు పేదలు పడుతున్న భాదలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలపై చర్చించాలని కోరాం. వీటికి ప్రభుత్వం అంగీకరించలేదు. దురదృష్టం ఏంటంటే రెండే రోజులు అసెంబ్లీ జరుపుతామని అంటున్నారు. అంటే ఇవాళ రేపు, ప్రజా సమస్యల మీద చర్చించకుండా సభను వాయిదా వేసుకొని పారిపోతున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.
వరదల మీద మాట్లాడదుదాం అంటే అది ప్రాధాన్యత కాదు బురద రాజకీయాలు మాట్లాడుకుందాం అంటున్నారు. ఎరువులు, రైతుల మీద మాట్లాడుకుందాం అంటే తొందర ఏముంది.. మెల్లగా మాట్లాడుదాం అంటున్నారు. ప్రభుత్వం ముందుకు రాకపోవడం వల్ల బీఏసీ నుంచి వాకౌట్ చేశాం. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల కంటే ముఖ్యమైంది ఏముంటుంది..? వరద బాధితులు కాక ప్రధాన ఎంజెండా ఏముంటుంది..? ఎరువుల కొరత, వదరలపై మాట్లాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు. ప్రభుత్వ ధోరణి చూస్తే కాళేశ్వరం కమిషన్ రిపోర్టు పెట్టి బురద రాజకీయాలకు పాల్పడే ఆలోచనలో కనబడుతున్నారు. దాని మీద చర్చకు సిద్ధం.. పీపీటీకి అవకాశం ఇవ్వండి.. ఒక్క రోజు కాదు నాలుగు రోజులు మాట్లాడుకుందాం అని చెప్పాం. కానీ కష్టాల్లో ఉన్న రైతులు, వరద బాధితులపై మాట్లాడాలంటే ముందుకు రావడం లేదు అని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.



## అల్పపీడనం ప్రభావం.. మళ్లీ భారీ వర్షాలు..!

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా వాతావరణశాఖ మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. సెప్టెంబర్ 3వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. బంగాళా ఖాతంలో అల్పపీడనం కొనసాగుతుందని.. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి.. నైరుతి వైపునకు వంగి ఒందని పేర్కొంది. ఈ క్రమంలో శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం



ఆసిఫాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగితాల్య, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. సెప్టెంబర్ ఒకటిన రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది.
2న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. 3న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని వివరించింది.

## గణపతి బప్పా మోరియా, కావాలయ్యా యూరియా

(మొదటి పేజీ తరువాయి)

గణపతి బప్పా మోరియా, కావాలయ్యా యూరియా అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం తూతూ మంత్రంగా అసెంబ్లీ పెట్టిందని కేటీఆర్ విమర్శించారు. రైతుల సమస్యలపై మాట్లాడే ఆలోచన ప్రభుత్వం చయడం లేదని కచ్చితంగా 15 రోజులు అసెంబ్లీ నిర్వహించాలని బీఆర్ఎస్ తరపున కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతులకు యూరియా అందించాలని నిరసనకు దిగిన బీఆర్ఎస్.. అసెంబ్లీ నుంచి అగ్రికల్చర్ కమిషనరేట్‌కు ర్యాలీ వెళ్లారు. అక్కడ అధికారులకు వినతి పత్రం అందించారు. ఆ తరువాత వ్యవసాయ కమిషనర్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ నేతలు బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ తరువాత తెలంగాణ సచివాలయం దగ్గర బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. యూరియా



సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సచివాలయం గేటు ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో పోలీసులను వారిని అదుపులోకి తీసుకున్నారు. యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమని మండిపడ్డారు మాజీమంత్రి హరీష్‌రావు. యూరియా కొరతపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. కొరతకు కారణం కేంద్రమో, రాష్ట్రమో తేల్చాలన్నారు. యూరియా సమస్యను పరిష్కరించాల్సిందేనన్నారు. అప్పటి వరకు అసెంబ్లీని స్తంభింపజేస్తామన్నారు. యూరియా కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడూ యూరియా కొరత లేదని తెలిపారు.

## మీ నాటకాలు ఆపండి..

**హైదరాబాద్,ఆగస్టు30(తెలంగాణ ముచ్చట్లు):**
తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు యూరియా కొరతపై చేస్తున్న ఆందోళనలను మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఖండిరచారు. ఇదంతా కపట నాటకమని మండిపడ్డారు. యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వం కారణమా? లేక కేంద్ర ప్రభుత్వమా.. కారణమేదో మీకు తెలియదా? యూరియా సరఫరా కేంద్ర ప్రభుత్వం పరిధిలోని విషయమని పదేళ్ల మీ పాలనలో మీకు తెలియదా? అంటూ బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. రైతుల ముసుగులో మీ ప్రేరేపిత ఉద్యమాలు ప్రజలు హర్షిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం లేదనే అక్కసుతో రేవంత్ ప్రభుత్వాన్ని బదనం చేయాలనే దిగజారుడు రాజకీయం ఎవరి కోసం అంటూ ప్రశ్నించారు. జియో పాలిటిక్స్ వల్ల దేశీయ ఉత్పత్తి డిమాండ్‌కు తగ్గట్టు లేక యూరియా కొరత ఉంటే రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు ఎందుకు అంటూ మండిపడ్డారు. యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రశ్నించకుండా రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు ఎందుకని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి పాలనలో మూడు పంట కాలాల్లో యూరియా కొరత లేనీ విషయం మీకు తెలియదా, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల యూరియా కొరత ఉంటే సీఎం రేవంత్ పై మీ శాపనార్ధాలు ఏంటి? అని నిలదీశారు. కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేస్తేనే తెలంగాణకు యూరియా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. రైతాంగం ప్రయోజనాల కంటే మీ రాజకీయ ప్రయోజనాల కోసం మీరు చేసే నాటకాలు రైతులు నమ్మే స్థితిలో లేరని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

TELANGANA MUCHATLU
తెలంగాణ ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్







# మహిళల ఆర్థికాభివృద్ధితోనే దేశం అభివృద్ధి సాధ్యం

**దృఢ సంకల్పం ఉంటే విద్యార్థులు లక్ష్యాన్ని సాధించగలరు**
**మహిళల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం**
**డా.కడియం కావ్య,వరంగల్ ఎంపి**



**హనుమకొండ,ఆగస్టు30(తెలంగాణ ముచ్చట్లు):**
మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించినప్పుడే దేశం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. భీమారం ఎం.టి.ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే దృఢమైన సంకల్పం, అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ఆడపిల్లలు తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, ఎవరిపైనా ఆధారపడకుండా స్వయం సమృద్ధి సాధించాలన్నారు. ఇందుకోసం విద్యతో పాటు నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.
మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం పొందితేనే సామాజికంగా, ఆర్థికంగా ఎదగగలరని ఎంపీ స్పష్టం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ప్రతి సమస్యను ధైర్యంగా ఎదుర్కొనే తత్వం అలవర్చుకోవాలని సూచించారు. మహిళల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.
మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని, ప్రతి పథకం మహిళలకు లబ్ధి చేకూరేలా అమలు చేస్తున్నదని ఎంపీ తెలిపారు. మహిళలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఆదుకునే 108 అంబులెన్స్

- **వనపర్తి జిల్లాలో 24 గంటలు అందుబాటులో – 13 వాహనాలతో ప్రాణరక్షణలో ముందంజ**



**వనపర్తి,ఆగస్టు30(తెలంగాణ ముచ్చట్లు):**
అత్యవసర వైద్య సేవలలో 108 అంబులెన్స్‌లు వనపర్తి జిల్లాలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. జిల్లాలో ప్రస్తుతం పనిచేస్తున్న 13 అంబులెన్స్‌లు 24 గంటలూ సేవలందిస్తూ ఇప్పటివరకు ఎన్నో ప్రాణాలను రక్షించాయి.
ప్రాణ రక్షణలో ముందంజ
ప్రతి రోజు వందలాది కాల్స్‌కు స్పందిస్తున్న ఈ అంబులెన్స్‌లు రోడ్డు ప్రమాదాలు, గుండెపోటు, స్ట్రోక్, ప్రసవ వేదన వంటి అత్యవసర పరిస్థితుల్లో రోగులను సకాలంలో ఆసుపత్రులకు చేర్చుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఇవి ప్రాణభరోసాగా మారాయి.
సాంకేతిక సౌకర్యాలు
ప్రతి అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్లు, కార్డియాక్ మానిటర్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, అత్యవసర మందులు సిద్ధంగా ఉన్నాయి. ఈఎంటీలు రోగి పరిస్థితిని స్థిరంగా ఉంచుతూ ఆసుపత్రికి తరలించడం వల్ల చికిత్సకు సమయం లభిస్తోంది.
అంకితభావంతో సిబ్బంది
"పేద - ధనవంతుడు అనే తేడా లేకుండా అందరికీ ఉచితంగా అందుతున్న ఈ సేవే 108 ప్రత్యేకత" అని స్థానికులు ప్రశంసించారు. ప్రతి కేసును తమ కుటుంబ సభ్యులుగా భావించి స్పందిస్తున్న సిబ్బందిని ప్రజలు మెచ్చుకుంటున్నారు.
పెరుగుతున్న విశ్వాసం
గత కొన్ని నెలల్లో వనపర్తి జిల్లాలో వేలాది అత్యవసర కేసులకు 108 అంబులెన్స్ ద్వారా సహాయం అందింది. ఇందులో గర్భిణీ స్త్రీల సురక్షిత ప్రసవాలు, రోడ్డు ప్రమాదాల గాయపడిన వారి ప్రాణరక్షణ, హృద్రోగులకు తక్షణ చికిత్స వంటి అనేక సేవలు ఉన్నాయి.
ఆరోగ్య అధికారుల అభిప్రాయం
"ప్రస్తుతం ఉన్న 13 అంబులెన్స్‌లు జిల్లాలోని ప్రతి ప్రాంతానికి చేరుకునేలా సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. సిబ్బంది అంకితభావం వల్ల అనేక ప్రాణాలు రక్షించబడుతున్నాయి" అని జిల్లా ఆరోగ్య అధికారులు తెలిపారు.
ప్రజలకు విజ్ఞప్తి
"ఒక కాల్ - ఒక ప్రాణం - ఒక ఆశ" అనే నినాదాన్ని నిజం చేస్తూ వనపర్తి జిల్లాలో 108 అంబులెన్స్ సేవలు ప్రజలకు జీవనాధారంగా నిలుస్తున్నాయి. ఆపద సమయాల్లో ఈ సేవలను వినియోగించుకోవాలని జిల్లా 108 మేనేజర్ మెహబూబ్ సూచించారు.







# పదవీ విరమణ ఉద్యోగులకు ఐఎన్టీయూసీ ఘన సన్మానం!

**37 ఏళ్లపాటు క్రమశిక్షణతో సేవలందించిన మల్లికార్జునరావు, జితేందర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి**

**సత్తుపల్లి, ఆగస్టు 30(తెలంగాణ ముచ్చట్లు):**
సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసీ ప్రాంగణంలో పదవీ విరమణ ఉద్యోగులకు ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది.
సింగరేణి సంస్థలో దశాబ్దాలపాటు విధులు నిర్వహించిన ఈపీ ఆపరేటర్ మల్లికార్జునరావు, ఈపీ ఫిట్టర్ జితేందర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి లు శనివారం పదవీ విరమణ చేయగా, వారికి ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ రామారావు నేతృత్వంలో, బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ప్రధాన అతిథిగా పాల్గొని పూలమాలలు, శాలువాలతో సన్మానం చేశారు.
ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు పదవీ విరమణ పొందిన ఉద్యోగులు సుమారు 37 సంవత్సరాలపాటు క్రమశిక్షణ, నిజాయితీతో పనిచేసి సంస్థ అభివృద్ధికి సహకరించారని కొనియాడారు. వారి సేవలు తోటి ఉద్యోగులు, అధికారులు, సూపర్వైజర్ల ప్రశంసలు అందుకున్నాయని తెలిపారు. రిటైర్మెంట్ అనంతర జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.
కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, సురేష్, ఐవి రెడ్డి, సిహెచ్పి ఇన్చార్జ్ చంద్రమౌళి, నాయకులు రామచందర్, రఫీ, గౌస్ ప్రసన్న, కిషన్ రావు, శ్రీధర్, మురళి, రషీద్, బాలకృష్ణ, కాజా, రవిశంకర్, చాంద్, మోహిన్, తిరుమలరావు, రమేష్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, పొట్టి కిరణ్, కేతనేని శ్రీనివాస్, రాము, మొయినుద్దీన్, కట్ట కృష్ణ, యాకూబ్ షరీఫ్, గోపి, రాజేందర్, షఫ్రక్ బాబు తదితర ముఖ్యనేతలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ నేతలు



**నాచారం, ఆగస్టు 30 (తెలంగాణ ముచ్చట్లు):**
ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై కాంగ్రెస్ నేతల అనుచిత వ్యాఖ్యలను బీజేపీ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ వ్యాఖ్యలకు నిరసనగా నాచారం డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కొమ్మగళ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రధాని మోదీకి కాంగ్రెస్ నేతలు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవినాయక్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, అనిత రెడ్డి, మల్కా ప్రకాష్, రవికాంత్, రాజి రెడ్డి, దయ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు పాదం వెంకటేష్, ఉదయ్ కిరణ్ రెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు వెంకట్ నాయక్, సురేందర్ స్వామి, శేఖర్ గుప్త, వరలక్ష్మి, జ్యోతి రెడ్డి, భాస్కర్ వెంకటేశ్వర్లు, వెంకటేష్, కృష్ణ గౌడ్, శేఖర్, కౌశిక్, శ్రీమూర్తి నాగరాజు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# మా కాలనీ వద్ద బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలి: సీపీఎం

- **నిర్ణీత సమయంలో అయితే ఒకే: డిపో మేనేజర్ యూ.రాజ్యలక్ష్మి**

**సత్తుపల్లి, ఆగస్టు 30 (తెలంగాణ ముచ్చట్లు):**
వేంసూరు మండలంలోని వెన్నచేడు వెంకటాపురం గ్రామానికి సమీపంలో గల కేసీఆర్ కాలనీ ప్రజలు రవాణా సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, పాఠశాల చిన్నారులు, రోజువారీగా పనులకు వెళ్లే కార్మికులు రోడ్డు మీద కిలోమీటర్ల మేర నడవాల్సి వస్తోంది. బస్సు నిలిపే సౌకర్యం లేకపోవడంతో ఉద్యోగాలు, విద్య, వైద్య సేవలు అందుకోవడంలో కాలనీ ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నారు.
సమస్యపై స్పందించిన గ్రామ సీపీఎం శాఖ కార్యదర్శి దొడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ యూ.రాజ్యలక్ష్మికి ప్రజా సంతకాలతో కూడిన వినతిపత్రం అందజేశారు.
మేనేజర్ యూ.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, ఉచిత బస్సు పథకం ప్రారంభమైన తర్వాత అన్ని బస్సులను ప్రతి చోట ఆపడం సాధ్యం కాదని, అయితే కాలనీ ప్రజలకు సౌకర్యంగా ఉండే నిర్ణీత సమయాన్ని తెలియజేస్తే కనీసం రెండు బస్సులను అక్కడ నిలిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో గ్రామీణ బస్సు అధికారి కిన్నెర ఆనంద్, సీపీఎం మండల కమిటీ సభ్యులు, టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు మల్లూరు చంద్రశేఖర్, సాధు శరత్ బాబు, కొండ్రు శ్రీను, టిడబ్ల్యూజెఎఫ్ నాయకుడు గోదా నాగబాబు తదితరులు పాల్గొన్నారు.




# సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు తరలిన యువజన, విద్యార్థి నేతలు

**కాప్రా, ఆగస్టు 30 (తెలంగాణ ముచ్చట్లు)**
హైదరాబాద్ లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో జరిగిన అమరజీవి సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు మాజీ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఉప్పల్ నియోజకవర్గ సమితి నేతలు సుమారు 120 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పీడిత ప్రజల కోసం అవిరాళంగా కృషి చేసిన వ్యక్తి కామ్రేడ్ సురవరం అని అన్నారు.సురవరం మరణం వామపక్ష, సామాజిక ఉద్యమాలకు తీరని లోటు అని వారు అన్నారు.
ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ నేత మహేష్ మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి నేతృత్వంలో పనిచేసిన అనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు.సురవరం సుధాకరరెడ్డి చక్కని వాగ్దాటి, విషయ స్పష్టత కలిగిన వక్త. ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆకర్షణ. గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్ గా కీర్తి గడించారన్నారు. 2008 నుండి సిపిఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పనిచేసిన తదుపరి 2012లో పాట్నాలో పార్టీ 21వ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పుదుచ్చేరి (2015), కొల్లాం(2018) మహాసభలో తిరిగి ఎన్నుకోబడిన సుధాకరరెడ్డి 2019 జులై 24న పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయ్యారన్నారు. సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ తరపున తెలియజేస్తున్నామన్నారు.
ఈ కార్యక్రమంలో నేతలు ఎల్లయ్య, శ్రీనివాస్,ప్రవీణ్, కిరణ్, నదీమ్, విశాల్, రాము, భరత్, కీర్తన్, ప్రదీప్, హరి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖం చాటేసిన మదనాపురం సర్వేయర్

**కలెక్టర్, ఎస్పీ ఆదేశాల్ని పట్టించుకోకపోవడంతో ఎస్టీ రైతుల ఆందోళన**




**మదనాపురం,ఆగస్టు30 (తెలంగాణ ముచ్చట్లు):**
వనపర్తి జిల్లా మదనాపురం మండల సర్వేయర్ నిర్లక్ష్య ధోరణి కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోన్నూరు శివారులో సర్వే నెంబర్ 402లోని మూడు ఎకరాల భూమిని అగ్రవర్ణాల వారు అక్రమంగా కబ్జా చేస్తున్నారని ఎస్టీ (ఎరుకల) రైతులు వనపర్తి జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా కలెక్టర్, ఎస్పీ చర్యలు తీసుకుని ఆత్మకూరు సర్కిల్ సీఐకి దర్యాప్తు ఆదేశించారు. ఇరు వర్గాలకు సర్వే చేయాలని ఆత్మకూరు సీఐ సూచించడంతో బాధిత రైతులు చలాన్ కూడా కట్టారు. కానీ సర్వే చేయాల్సిన మదనాపురం సర్వేయర్ రెండు నెలలుగా తప్పించుకుంటూ, ఆగస్టు 30న చేస్తానని నోటీసులు పంపించినా చివరకు హాజరు కాకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ఎస్టీ రైతులు - మన్యం ఎంపీటీసీ వెంకటయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, మొగిలిన, పద్మ, ఆంజనేయులు తదితరులు మాట్లాడుతూ:సర్వేయర్లు ప్రజలకు సాయం చేయాల్సింది పోయి ప్రైవేట్ సర్వేలకు మాత్రమే అందుబాటులో ఉంటున్నారు.భారీ ముడుపులు చెల్లిస్తేనే సర్వే పూర్తి చేస్తున్నారు, లేకపోతే సాకులు చెబుతున్నారు. ప్రభుత్వ సర్వేయర్లు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులకు డబ్బులు కట్టి భూములు సర్వే చేయించుకోవాల్సి వస్తోంది అని వాపోయారు. "మాకు భూమి లేదని రిపోర్ట్ ఇస్తానని సర్వేయర్ బెదిరిస్తున్నారు. భూ కొలతల కోసం కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నా ఫలితం లేకుండా పోతుంది" అని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడు కున్నది రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు

◆ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన కమిషనర్

మేడ్చల్ మల్కాజ్గిరి, ఆగస్ట్ 30 (తెలంగాణ ముచ్చట్లు)

రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సీపీ సుధీర్ బాబు, ఐపీఎస్ ఘనంగా సన్మానించారు.శనివారం జరిగిన కార్యక్రమంలో డీఎస్పీ (ఫింగర్ ప్రింట్ బ్యూరో) నందు కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ (కంట్రోల్ రూమ్) అనంతయ్య, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (బాలాపూర్ పోలీస్ స్టేషన్) మేఘమాల, హెడ్ కానిస్టేబుల్ (అంబర్‌పేట) సుబ్బా రెడ్డి లను కమిషనర్ కార్యాలయంలో సత్కరించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, "పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నది. విధి నిర్వర్తనలో క్రమశిక్షణతో, సమర్థవంతంగా సేవలు అందించినందుకు వీరందరూ అభినందనీయులు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ప్రశాంత జీవితం గడపాలి," అని సూచించారు.

పెన్షన్, ఇతర ఆర్థిక ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పదవీ విరమణ పొందిన సిబ్బందికి మేలు కలిగించేలా ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా త్వరగా పెన్షన్ మంజూరు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిరా, అడిషనల్ డీసీపీ శివ కుమార్, సీసీఆర్బీ ఏసీపీ రమేష్, అడ్మిన్ కావ్ పుష్పరాజ్, అశోక్ రెడ్డి, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రా రెడ్డి, కృష్ణా రెడ్డి, కోఆపరేటివ్ డైరెక్టర్ టేకుల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమందడి మండలంలో ఓటరు జాబితా పరిశీలన

◆ గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకుల సమీక్ష

పెద్దమందడి,ఆగస్టు30(తెలంగాణ ముచ్చట్లు):

పెద్దమందడి మండలంలో ఓటర్ లిస్ట్ సవరణ కార్యక్రమం జరుగుతోంది. ఈ క్రమంలో మండలంలోని బిఆర్ఎస్ నాయకులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారులు అందుబాటులో ఉంచిన ముసాయిదా ఓటరు జాబితాను సవివరంగా పరిశీలించారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శి దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఓటర్ల పేర్లు, చిరునామాలు, ఇతర వివరాలను శ్రద్ధగా పరిశీలించారు.

అధికారులు మాట్లాడుతూ—
"జాబితాలో ఎలాంటి లోపాలు, సవరణలు, అభ్యంతరాలు ఉన్నా ఈ నెల 30వ తేదీలోపు లిఖితపూర్వకంగా గ్రామ పంచాయతీ కార్యాలయానికి అందజేయాలి" అని సూచించారు.




# అప్పయ్యపల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం

వనపర్తి,ఆగస్టు30(తెలంగాణ ముచ్చట్లు):

వనపర్తి జిల్లా అప్పయ్యపల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు విశ్వం బాబు, ద్యారపోగు వెంకటేష్, కె. వెంకట్ గౌడ్, మాదారి భోజరాజు, ఎడవల్లి వీరప్ప పాల్గొన్నారు. డిప్యూటీ తాసిల్దార్ చక్రపాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రెవెన్యూ ఇన్స్పెక్టర్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు—ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎవరైనా ఇలాంటి దాడులు ఎదుర్కొంటే వెంటనే విజిలెన్స్ కమిటీ దృష్టికి తీసుకురావాలని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంతేకాక, సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం నెలకొనాలని, కులమత భేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా జీవించాలని పిలుపునిచ్చారు.





# యువత సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలి

**వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**పెద్దమందడి,ఆగస్టు30(తెలంగాణ ముచ్చట్లు):** యువత చదువుతో పాటు సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పిలుపునిచ్చారు.

మండలంలోని జగత్‌పల్లి గ్రామంలో జై భవానీ యూత్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి నిర్వహించిన గణేష్ ఉత్సవ పూజలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనపర్తి ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి కూడా హాజరయ్యారు. పూజ అనంతరం ఎస్పీ మాట్లాడుతూ—"యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని కృషి చేయాలి. దేవుళ్ల పేరుతో ర్యాలీల్లో డీజేలు పెట్టి మద్యం సేవించడం ద్వారా సంప్రదాయానికి చెడ్డ పేరు తెస్తున్నారు. ఇలాంటి చర్యలను ప్రజలంతా ఖండించాలి" అన్నారు. అలాగే, భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి వినాయకుని నిమజ్జనం శాంతియుతంగా జరపాలని సూచించారు. ర్యాలీలలో డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని, ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జై భవానీ యూత్ సభ్యులు ముంత మల్లేష్, చవ్వ సురేష్, శశిధర్ రెడ్డి, చవ్వ రాజు, నెల్లికంటి శశిధర్ రెడ్డి, శివ, ప్రకాష్, బాలరాజు, చవ్వ శివతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.





# వినాయక మండపాలను దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పోతగాని గోపాల్ గౌడ్

నాచారం, ఆగస్టు 30 (తెలంగాణ ముచ్చట్లు):

గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాచారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన గణనాథుడి మండపాలను మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కోకన్వీనర్ పోతగాని గోపాల్ గౌడ్ శుక్రవారం సందర్శించారు.

అన్నపూర్ణ కాలనీ పెయింటర్ అసోసియేషన్, భవాని నగర్, ఎర్రకుంట, మల్లాపూర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొని గణనాథుడి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం మండప నిర్వాహకులు నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులను ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ, "భక్తి శ్రద్ధలతో గణనాథుడిని ఆరాధిస్తే సమాజంలో శాంతి, ఐక్యత నెలకొంటుంది. ప్రతి ఒక్కరూ ధార్మిక ఉత్సవాలను సామరస్యభావంతో జరుపుకోవాలి" అన్నారు.

ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, గంధమల్ల గోపి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాచారం డివిజన్ కల్చరల్ ఇన్‌ఛార్జ్ మంజులవాణి, కళావతి తదితరులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.





# భక్తి, శ్రద్ధలతో అన్నదాన కార్యక్రమం

◆ సాయి మణికంఠ గణపతి కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సందడి.

**సత్తుపల్లి, ఆగస్టు 30(తెలంగాణ ముచ్చట్లు):** సత్తుపల్లి పట్టణంలోని తపాలా కార్యాలయం పక్కన సాయి మణికంఠ గణపతి కమిటీ ఆధ్వర్యంలో భక్తిపూర్వకంగా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గణనాథుని సేవలో భాగంగా చేపట్టిన ఈ సత్కార్యానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి పాల్గొన్నారు.

అన్నదానం కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా సత్తుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.శ్రీహరి, తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ అధికారి ఎల్.రాములు ప్రారంభించి గణపతి సేవలో భాగమయ్యారు.

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, మహిళలు భక్తి పరవశంతో పాల్గొని, అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదాలను అందజేస్తూ గణనాథుని ఆశీస్సులు పొందారు.







# ఉప్పల్ మినిశిల్పారామాలో సంగీత, నృత్య కచేరీలు ఆకట్టుకున్నాయి

ఉప్పల్, ఆగస్టు 30 (తెలంగాణ ముచ్చట్లు)

ఉప్పల్ మినిశిల్పారామాలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల భాగంగా శనివారం సంగీత, నృత్య ప్రదర్శనలు భక్తి, కళాత్మకతల సమ్మేళనంగా మెప్పించాయి. ప్రముఖ కూచిపూడి నృత్యభారతి గురువు డాక్టర్ పసుమర్తి శేషుబాబు ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి.

సంగీత కచేరీలో నోటు స్వరం, రాముని మరువకు, భలే ఎలుక సవారీ వంటి గీతాలను అన్విత, హంసస్య, అక్షర, నికిత, జస్మితా, శ్రావణి, జీవిక, మేదిని, గౌతమ్ తదితర కళాకారులు ఆహ్లాదకరంగా ఆలపించారు.కూచిపూడి నృత్య ప్రదర్శనలో వినాయక కౌతం, ప్రహ్లాద ప్రవేశ దరువు, బ్రహ్మాంజలి, చారుకేశి తిల్లానా, నగుమోము కలవాని, జతిస్వరం, లవకుశ దరువు వంటి క్లిష్ట నృత్య రీతులను అనన్య, హయతి, మహతి, కృతిక, నిహారిక, అక్షర, మనస్వి తదితర చిన్నారులు అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.

ఈ ప్రదర్శనలకు గాత్ర సహకారం సాయి దీపికా పసుమర్తి, మృదంగం వాద్య సహకారం శ్రీధరాచార్య, వయోలిన్ ఫణిబాల, నట్టువాంగం డాక్టర్ పసుమర్తి శేషుబాబు అందించారు. కార్యక్రమం మొత్తం కళాభిమానులను మంత్రముగ్ధులను చేసింది.




# ముప్పారం ఆటో యూనియన్ నూతన అధ్యక్షునిగా తాళ్లపల్లి విజయ్

**ధర్మసాగర్,ఆగస్టు30(తెలంగాణ ముచ్చట్లు):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామంలో ఆటో యూనియన్ ఎన్నికలు శనివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో తాళ్లపల్లి విజయ్ నూతన అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డారు. ఉపాధ్యక్షుడిగా సులుగురి రాజు (అచ్చు), క్యాషియర్‌గా కాసగోని యాకయ్య, కార్యదర్శిగా సులుగూరి రమేష్ బాధ్యతలు స్వీకరించారు. ఆటో యూనియన్ సీనియర్ నాయకులు కోతి సుధాకర్, గోల్లపల్లి రమేష్, బోనగాని నరసింహస్వామి సమక్షంలో గ్రామంలోని ఆటో డ్రైవర్ల సర్వసమ్మతితో ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. కొత్తగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, ఐక్యతతో ముందుకు సాగేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.




# ఉప్పల్‌లో గణనాథుని దర్శించి అన్నదానంలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, ఆగస్టు 30 (తెలంగాణ ముచ్చట్లు)**
ఉప్పల్ చాకలి బస్తీలో జై దుర్గా భవాని ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శనివారం నాడు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఉప్పల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.గణేష్ నవరాత్రుల సందర్భంగా ప్రతిష్టించిన గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,విఘ్నాలను తొలగించే శ్రీ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ఉప్పల్ ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను. ప్రజలతో కలిసి పండుగలు జరుపుకోవడం ద్వారా స్నేహసంబంధాలు, ఆధ్యాత్మికత పెరుగుతాయి. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంచుతాయి" అని పేర్కొన్నారు.
స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో వినాయకుడిని దర్శించుకున్నారు. మండప సభ్యులు సమర్పించిన అన్నదానం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించగా, పిల్లలు గణనాథుడి స్తోత్రాలను జపిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# నగరం-యెన్నంపేట్ రోడ్ పనుల వేగవంతీకరణకు అధికారులు చర్యలు

**నాగారం, ఆగస్టు 30 (తెలంగాణ ముచ్చట్లు)**
మాజీ మున్సిపల్ ఛైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి మరియు మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ సమర్పించిన వినతిని పరిగణనలోకి తీసుకొని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మరియు హెచ్‌ఆర్‌డీసీఎల్‌కి చెందిన ఉన్నతాధికారులు శనివారం నాడు నగరం-యెన్నంపేట్ రోడ్ అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ తనిఖీ, చీఫ్ సెక్రటరీ ఇలంబరతి ఐఏఎస్ సూచనల మేరకు ఇంజినీర్‌ఇన్‌చీఫ్‌ను రెండు రోజుల్లో సమీక్ష నిర్వహించి వివరమైన నివేదిక సమర్పించాలనే ఆదేశాల తర్వాత జరిగింది. తనిఖీ సందర్భంగా అధికారులు నిర్మాణ పురోగతి, ప్రమాదగ్రస్త ప్రాంతాల్లో భద్రతా చర్యలు, ఆలస్యం జరిగిన కారణాలను విశ్లేషించారు. పనులు ఆలస్యమవుతున్న నేపథ్యంలో వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని, అదనపు మానవ వనరులు మరియు యంత్రాంగాన్ని మోహరించాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. రోడ్ పూర్తి అయ్యే వరకు ప్రమాదాల నివారణకు తక్షణ భద్రతా ఏర్పాట్లు చేపడతామని కూడా వారు హామీ ఇచ్చారు. పనుల వేగవంతీకరణ కోసం నిరంతరం కృషి చేస్తున్న మాజీ ఛైర్మన్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ, "అధికారుల తనిఖీ ద్వారా ప్రభుత్వం ఈ అంశాన్ని ఎంతగానో గంభీరంగా తీసుకుంటుందన్నది స్పష్టమవుతోంది. నగరం ప్రజలకు వాస్తవంలో పనులు కావాలి, మేము పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ ఉంటాం," అని అన్నారు.

# కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ అదృశ్యం

**కుషాయిగూడ, ఆగస్టు 30 (తెలంగాణ ముచ్చట్లు):**
కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువతి అదృశ్యమైంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, బజంత్రీ రాధిక (20), ప్రైవేట్ ఉద్యోగం చేస్తోంది. శుక్రవారం సాయంత్రం సుమారు 5.40 గంటల సమయంలో ఇంటి వద్ద ఉన్న కుటుంబసభ్యులకు "మెడికల్ షాప్‌కి వెళ్లి వస్తాను" అని చెప్పి బయలుదేరి వెళ్లింది. అయితే ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో, బంధువుల ఇళ్లలో గాలించారు. అయినా ఆమె ఆచూకీ దొరకకపోవడంతో తన అన్న బజంత్రీ అశోక్, తండ్రి బీరప్పతో కలిసి కుషాయిగూడ



పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, యువతి కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజ్ పరిశీలనతో పాటు ప్రాంతీయంగా వెతికే చర్యలు కొనసాగుతున్నాయి. పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ఆమెకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# శ్రీ అభయ గణపతి శివాలయం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా ప్రారంభం

**మౌలాలి, ఆగస్టు 30 (తెలంగాణ ముచ్చట్లు)**



మల్కాజ్గిరి నియోజక వర్గం మౌలాలి డివిజన్ లో జెడ్‌టీసీ చౌరస్తా కోకాకోలా కంపెనీ సమీపంలోని శ్రీ అభయ గణపతి శివాలయంలో శుక్రవారం గణనాథుని నాలుగవ రోజు పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ పూజారులు ప్రత్యేక అలంకరణలతో వినాయకుడిని అలరించి మహామంగళహారతి చేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడి, శంఖనాదాలు, మంత్రోచ్చారణలతో క్షణక్షణం ఘనతను సంతరించుకుంది.పూజ అనంతరం ఆలయ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. గుడి చైర్మన్ పిల్లి శ్రీరాముల యాదవ్ స్వయంగా అన్నప్రసాదాన్ని భక్తులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "వినాయకుడి ఆశీస్సులతో ప్రతి ఏడాది భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి పనులు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. భక్తులు ఈ పుణ్యకార్యాల్లో భాగస్వాములు కావాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందారు. ఆలయ పరిసరాలు అందంగా విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించబడి పండుగ వాతావరణం నెలకొంది.



# రాజశేఖర్‌కు ఘన వీడ్కోలు

- విద్యుత్ శాఖలో 33 ఏళ్ల విశిష్ట సేవల అనంతరం పదవీ విరమణ

**పెద్దమందడి,ఆగస్టు30(తెలంగాణ ముచ్చట్లు):** విద్యుత్ శాఖలో ముప్పై మూడు సంవత్సరాలపాటు సహాయ విభాగ ఇంజినీర్‌గా ప్రజలకు అహర్నిశలు సేవలందించి విశిష్ట గుర్తింపు పొందిన సంధ్య పాగ రాజశేఖర్ (కొత్తకోట) నేడు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా వెల్టూరు 400 కిలోవోల్ట్ ఉపకేంద్రంలో ఘనంగా వీడ్కోలు సభ జరిగింది.
వీడ్కోలు సభలో వెల్టూర్ గ్రామానికి చెందిన మల్లికార్జున్, ఆంజనేయులు, నాగభూషణ్, గుండెల ఆంజనేయులు తదితరులు పాల్గొని రాజశేఖర్ ను ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలు కప్పి ఆయనకు గౌరవప్రదంగా వీడ్కోలు చెప్పారు.
సహచరులు, స్థానిక ప్రజాప్రతినిధులు సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై రాజశేఖర్ సేవలను స్మరించుకున్నారు. విద్యుత్ శాఖ కోసం ఆయన చేసిన కృషి ప్రజల సమస్యల పరిష్కారంలో చూపిన నిబద్ధతను ప్రశంసించారు.
ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ——
"నా 33 ఏళ్ల ఉద్యోగ ప్రయాణంలో ఎల్లప్పుడూ నాకు తోడుగా నిలిచిన సహచరులు, నన్ను విశ్వసించిన అధికారులు, సహకరించిన సిబ్బంది, గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. మీరు ఇచ్చిన మద్దతే నాకు బలాన్నిచ్చింది" అని అన్నారు.
కార్యక్రమం ముగింపులో పాల్గొన్న మల్లికార్జున్, ఆంజనేయులు, నాగభూషణ్, గుండెల ఆంజనేయులు మాట్లాడుతూ.. రాజశేఖర్ పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# మహా గణపతి దర్శించిన నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి

**నాగారం, ఆగస్టు 30 (తెలంగాణ ముచ్చట్లు):**
గణేశ్ నవరాత్రి వేడుకల సందర్భంగా నాగారం మున్సిపాలిటీ 9వ వార్డు ఎస్‌వీ నగర్ కాలనీ రోడ్ నెంబర్ వద్ద శ్రీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన మహా గణపతి మండపాన్ని నాగారం ‹మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.
కమిషనర్‌తో పాటు మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ సంతోష్ కూడా పూజల్లో పాల్గొన్నారు. గణపతి మండపం వద్ద భక్తులు అధిక సంఖ్యలో హాజరై గణపతి బప్పా మోరియా నినాదాలతో వాతావరణాన్ని భక్తిమయంగా మార్చారు.
ఈ సందర్భంగా మండప నిర్వాహకులు కమిషనర్‌ను సన్మానించి, గణపతి నవరాత్రి వేడుకల నిర్వహణకు మున్సిపాలిటీ తరఫున అందిస్తున్న సహకారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కోమిరెల్లి సుధాకర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రవీందర్ రావు, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. మండపం వద్ద శ్రద్ధగా అలంకరించిన గణపతి విగ్రహం భక్తులను ఆకర్షిస్తోంది.

# రాంపల్లిలో ఘనంగా వినాయక పూజలు

**పంబాల రమేష్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన మహోత్సవం**



**నాగారం, ఆగస్టు 30 (తెలంగాణ ముచ్చట్లు):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామం పండుగ వాతావరణంలో కళకళలాడింది. గ్రామంలోని జై మాతాకీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శనివారం రోజు వినాయకుని ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ పంబాల రమేష్ పుట్టినరోజు పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమంను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రమేష్‌ను అభినందించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జై మాత యూత్ సభ్యులు, స్థానిక కాలనీ వాసులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్నదానాన్ని స్వీకరించారు.పూజా కార్యక్రమంలో పండితులు వేదమంత్రాల మధ్య వినాయకునికి శోభాయమానంగా పూజలు నిర్వహించగా, భక్తులు గణపతి బప్పా మోరియా నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మారుమ్రోగించారు. పూజా కార్యక్రమానంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం అందించారు.
ఈ సందర్భంగా పంబాల రమేష్ మాట్లాడుతూ, "వినాయక చవితి పండుగ భక్తులందరికీ ఆనందాన్ని పంచుతుంది. సమాజంలో ఐక్యత, సాన్నిహిత్యానికి ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుంది. ప్రజల సేవలో ఎల్లప్పుడూ కృషి చేస్తానని సంకల్పం చేస్తున్నాను" అని అన్నారు.
అతిథులు మాట్లాడుతూ పంబాల రమేష్ సామాజిక సేవకు కట్టుబడి ఉన్నారని, ఆయన పుట్టినరోజును ప్రజలకు అంకితం చేయడం ప్రశంసనీయమని అన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## డీజిల్ కాలనీ లోని వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**కాజీపేట ఆగస్టు 30 (తెలంగాణ ముచ్చట్లు)**



కాజీపేట్ డీజిల్ కాలనీ చౌరస్తాలో శ్రీ సాయి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలోని వినాయకుని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ లు శనివారం దర్శించుకుని పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాగేశ్వరరావు(చిన్న), అంజిరెడ్డి లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ల కు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నాగేష్, చందు, ఎండి భాష, ఎండి ఉస్మాన్, చిన్న, పప్పీ, మధు, కాంగ్రెస్ నాయకులు పసునూరి మనోహర్, ఇప్ప శ్రీకాంత్, సివిల్ లారెన్స్, అస్గర్, తమ్ముడి మధు, నాగ మహేష్, దువ్వరాజులు, ఇమ్మడి రవి, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే జారె

- దమ్మపేట, మందలపల్లి, అశ్వారావుపేట బస్టాండ్‌ల అభివృద్ధి కోసం వినతిపత్రం.



**దమ్మపేట, ఆగస్టు 30 (తెలంగాణ ముచ్చట్లు):** అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హైదరాబాద్‌లో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె, దమ్మపేట మరియు మందలపల్లి ఆర్టీసీ బస్టాండ్‌లను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని, అలాగే అశ్వారావుపేట పట్టణంలో మినీ బస్టాండ్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలని మంత్రి వద్ద వినతిపత్రం సమర్పించారు.
మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు



## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గణేష్ మండపాల సందర్శన

**మల్కాజ్గిరి, ఆగస్టు 30 (తెలంగాణ ముచ్చట్లు)**

మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శుక్రవారం మల్కాజ్గిరి డివిజన్‌లోని పలు గణేష్ మండపాలను సందర్శించి, గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, రాష్ట్రాభివృద్ధి కోసం గణనాథుని ఆశీర్వాదాలు కోరారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువత ఉత్సాహం ప్రశంసనీయం అని, అందరి సమష్టి సహకారంతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జెఎసి వెంకన్న, జీకే హనుమంతరావు, హేమంత్ పటేల్, అరుణ్ రావు తదితరులు పాల్గొన్నారు. మండపాలు ఏర్పాటు చేసిన యువత సంఘాల సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం

**హైదరాబాద్,ఆగస్టు30(తెలంగాణ ముచ్చట్లు):**



భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రమశక్తి అవార్డు గ్రహీత గిన్నారపు మహేందర్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు గత సోమవారం అన్ని కలెక్టర్ కార్యాలయాలకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
పలుమార్లు మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో కార్మికుల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని, లేదంటే కార్మిక శక్తి ఏమిటో చూపించాల్సి వస్తుందని హెచ్చరించారు. అవసరమైతే హైదరాబాద్ నడిబొడ్డునే రాస్తారోకోలు, ధర్నాలు చేపట్టడానికి వెనుకాడమని స్పష్టం చేశారు.
కార్మికుల ప్రధాన డిమాండ్లు:
55 సంవత్సరాలు పూర్తయిన ప్రతి కార్మికునికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి. కార్మిక కార్డు శాశ్వతంగా అమలులో ఉండాలి.ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం ఇవ్వాలి. సహజ మరణం చెందిన కార్మికుడి కుటుంబానికి 2 లక్షల రూపాయల ఆర్థిక సాయం ఇవ్వాలి.కార్మిక వెల్ఫేర్ బోర్డు చైర్మన్‌గా కార్మికులకే అవకాశం కల్పించాలి.కార్మికుల అభివృద్ధి కోసం 10 లక్షల రుణ సౌకర్యం కల్పించాలి.ముఖ్యమంత్రి, కార్మికశాఖ మంత్రి వెంటనే స్పందించి అధికారికంగా ప్రకటన చేయాలని ఆయన కోరారు.





# గణనాథుడి సన్నిధిలో "రాజేంద్రుడి" ప్రత్యేక పూజ

- అభివృద్ధి, ఐకమత్యం కోసం గణనాథుని ప్రార్థించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే
- గణనాథుని ఆశీస్సులతో ప్రతి ఇంట సుఖశాంతులు కలగాలని ఆకాంక్ష
- ఐకమత్యం, స్నేహభావాన్ని పెంపొందించే గణనాథుడి ఆరాధన
- పర్యావరణహితం కోసం మట్టి గణపతుల ప్రతిష్ఠ ఆనందదాయకం
- యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపు

**హన్మకొండ,ఆగస్టు30(తెలంగాణ ముచ్చట్లు):**

వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నగరంలోని వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 58వ డివిజన్ స్నేహనగర్, 59వ డివిజన్ ఇందిరానగర్, 63వ డివిజన్ రహమత్‌నగర్, సోమిడి ప్రాంతాల్లో గణనాథులను దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నాలు తొలగించే గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఇంట సుఖశాంతులు, ఐశ్వర్యం, అభివృద్ధి నిండాలని కోరుకున్నానని తెలిపారు. గణనాథుని ఆరాధన మనలో భక్తి, శక్తితో పాటు ఐకమత్యం, స్నేహభావాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. పర్యావరణానికి హాని కలగకుండా మట్టి గణపతులను ప్రతిష్ఠించడం ఆనందదాయకమని, యువత పూజలతో పాటు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని పిలుపునిచ్చారు. గణనాథుడి కటాక్షంతో వరంగల్ పశ్చిమ నగరం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

### వెల్టూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వడ్డే శేఖర్

**పెద్దమందడి,ఆగస్టు30(తెలంగాణ ముచ్చట్లు):**



గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో జరపాలని వెలటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వడ్డె శేఖర్ సూచించారు.
ఆగస్టు 27న ప్రారంభమైన గణేష్ ఉత్సవాలు సెప్టెంబర్ 6న నిమజ్జనంతో ముగుస్తాయని తెలిపారు. మండపాల నిర్వాహకులు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటిస్తూ పండుగ నిర్వహించాలని కోరారు. శోభాయాత్ర మార్గంలో రహదారులు పాడైన చోట్ల ప్యాచ్‌వర్క్ చేసి, నిమజ్జనం ప్రదేశాల్లో క్రేన్లు, బారికేడింగ్, వేదికలు ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు. మండపాల వద్ద పరిశుభ్రత, ఫాగింగ్, సానిటేషన్ పనులు తప్పనిసరిగా చేయాలని అన్నారు.
విగ్రహాల ఊరేగింపులో వాహనాల్లో ఎటువంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిమజ్జనం సమయంలో వేలాడే తీగలు, వంగిన చెట్లు తొలగించాలని సూచించారు. పోలీసుల సూచనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని వడ్డె శేఖర్ స్పష్టం చేశారు.

## రైతుల కోసం అడిగితే అరెస్టులా?

### కాంగ్రెస్ వైఖరిపై బీఆర్ఎస్ నాయకుడు కుర్సపెల్లి రమేష్ విమర్శ

**ధర్మసాగర్,ఆగస్టు30(తెలంగాణ ముచ్చట్లు):**



యూరియా కోసం రైతుల పక్షాన మాట్లాడితేనే అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ధోరణి అని బీఆర్ఎస్ ధర్మసాగర్ మండల ఉపాధ్యక్షుడు కురుసపెల్లి రమేష్ విమర్శించారు. యూరియా కొరతపై రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు చేపట్టిన నిరసన కార్యక్రమాల సందర్భంగా వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.
కాంగ్రెస్ బీజేపీ దొంగాట
యూరియా కోసం రైతుల తండ్లాట
నెల రోజులుగా యూరియా కోసం రైతులు అరిగోసలో పడుతున్నప్పటికీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్రలో మునిగిపోయిందని రమేష్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చామని చెబుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదంటూ ఇద్దరూ ఒకరిపై ఒకరు మోపి రాజకీయాలు ఆడుతున్నారని ఆరోపించారు. ఇరుపక్షాల దొంగాటలో రైతులు అల్లాడుతున్నారని వ్యాఖ్యానించారు.రైతులకు యూరియా కొరత లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కురుసపెల్లి రమేష్ డిమాండ్ చేశారు.

## ఉన్నోడు – లేనోడు తేడా మైండ్‌సెట్‌లోనే...!

- డబ్బు కాదు... ఆలోచనలే నిజమైన సంపద
- పెట్టుబడి అలవాటు భవిష్యత్తుకు బలమైన ఆధారం
- తక్షణ సుఖం వెంబడించేవాడే అప్పుల బారిన పడతాడు
- మైండ్‌సెట్ సరైనదైతే ఉన్నోడవుతాడు,తప్పిదమైతే లేనోడవుతాడు



శ్రీకాంత్ హన్మకొండ,జర్నలిస్ట్
M.Com.,M.B.A.,(Phd)
(టీఎంజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి)

**హన్మకొండ:**

సమాజంలో ఒక వాస్తవం తరచూ మన కళ్ల ముందే ప్రత్యక్షమవుతుంది. ఎవరో ఒకరు సంపన్నుడిగా ఎదుగుతుంటే, మరొకరు పేదరికపు బారిన పడుతుంటారు. ఈ తేడా కేవలం డబ్బు, ఆస్తులు లేదా అవకాశాల వల్ల కాదు. అసలు కారణం వారి మైండ్‌సెట్‌లోనే దాగి ఉంటుంది.

**ఆలోచనలే బలం.....**

ఉన్నోడు అంటే తప్పనిసరిగా పెద్ద మొత్తంలో సంపద కలిగి ఉన్నవాడు కాదని నిపుణులు చెబుతున్నారు. తన దగ్గర ఉన్న డబ్బును సరిగ్గా వినియోగించుకోవడం తెలిసిన వాడే నిజమైన ఉన్నోడని వారు అభిప్రాయపడుతున్నారు. సంపాదనలో భాగాన్ని ముందుగా పెట్టుబడిగా మలచడం, ఖర్చుకి మించి ఆస్తులుగా మార్చుకోవడం, చిన్న మొత్తాన్ని కూడానూ భవిష్యత్తులో ఎలా పెంచుకోవచ్చో ఆలోచించడం అలవాటుగా మలచుకోవడం ఉన్నోడు లక్షణాలు. తక్షణ ఖర్చులకు లోనుకాకుండా, దీర్ఘకాలిక ఆలోచనతో ముందుకు సాగడం వల్ల అతను నిత్యం తన సంపదను పెంచుకుంటూ స్థిరమైన జీవనాన్ని కట్టుకుంటాడు.

**అలవాటులోనే లోటు ...**

ఇక లేనోడు విషయానికి వస్తే, అతనికి డబ్బు ఉండకపోవడమే సమస్య కాదు. ఉన్న డబ్బును సరిగ్గా వాడుకోలేకపోవడమే అతని లోటు. సంపాదించిన వెంటనే ఖర్చు చేయడం, విలాసాల మీద, చూపుల కోసం డబ్బును వెదజల్లడం, అవసరం లేకపోయినా అప్పు తీసుకుని జల్సా జీవితం సాగించడం వంటి అలవాట్లు అతన్ని క్రమంగా అప్పుల బారిన పడేలా చేస్తాయి. డబ్బు విలువను నిర్లక్ష్యం చేసి ప్రస్తుత సుఖానికే ప్రాధాన్యం ఇవ్వడం వల్ల చివరికి ఆర్థికంగా కుంగిపోవాల్సి వస్తుంది.

**తేడా మైండ్ సెట్ లోనే ....**

ఈ రెండు విధానాలను పరిశీలిస్తే ఉన్నోడు, లేనోడు ఇద్దరికీ ఒకే ఇరవై నాలుగు గంటలు, ఒకే అవకాశాలు ఉన్నప్పటికీ, వారు ఎంచుకునే దారుల్లో తేడా స్పష్టంగా కనిపిస్తుంది. ఉన్నోడు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని దీర్ఘకాలిక ఆలోచన చేస్తాడు. లేనోడు మాత్రం తక్షణ సుఖం కోసం పరుగెడతాడు. ఈ తేడానే వారి జీవితం ఎలా ఉండబోతుందో నిర్ణయిస్తుంది.
నిపుణుల అభిప్రాయం ప్రకారం డబ్బు సంపాదించడం ఒక నైపుణ్యం అయితే, దాన్ని సరిగ్గా వినియోగించడం మరింత గొప్ప నైపుణ్యం. ముందుగా పెట్టుబడి పెట్టడం, ఆ తర్వాత ఖర్చు చేయడం అలవాటు చేసుకోవడం అవసరం. తక్షణ ఆనందం కంటే భవిష్యత్తు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా మన జీవితం ఉన్నోడిలా మారుతుంది.
ఉన్నోడు కావడం యాదృచ్ఛికం కాదు. లేనోడు కావడం కూడా యాదృచ్ఛికం కాదు. ఇది అంతా మైండ్‌సెట్ ఫలితమే. మన ఆలోచనలు, మన నిర్ణయాలే మన భవిష్యత్తును మలుస్తాయి.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలి : కార్పొరేటర్ బన్నాల





**చిల్కానగర్, ఆగస్టు 30 (తెలంగాణ ముచ్చట్లు):** చిల్కానగర్ డివిజన్ పండుగ వాతావరణంతో కళకళలాడింది.చిల్కానగర్ డివిజన్ లోని సాయిరాం నగర్ కాలనీలు, బీరప్పగడ్డలో అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన గణనాథ మండపాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ భక్తులందరికీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు.అనంతరం నిర్వహించిన ప్రసాద వితరణ కార్యక్రమంలో స్వయంగా ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కౌకొండ జగన్, బింగి శ్రీనివాస్, మహమూద్, శ్యామ్ బాలు, గణేష్, మార్క శీను, సాయిరాం నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సీతారామ చారి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
ఆదివారం-31- ఆగస్టు 2025


# భారత్‌లో జపాన్ పెట్టుబడుల సునామీ..

**ఖనిజ వనరులపై కుదిరిన ఒప్పందం**

జపాన్ పెట్టుబడుల సునామీ భారతదేశాన్ని తాకబోతోంది. రెండు దేశాలు తమ ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకున్నాయి. భారత్‌జపాన్ మధ్య అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాల ప్రకారం, జపాన్ భారతదేశంలో 10 బిలియన్ యెన్లకు పైగా అంటే సుమారు రూ. 5,99,354 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ పెట్టుబడి అనేక రంగాలలో ఉంటుంది. వీటిలో పరిశ్రమ, స్వచ్ఛమైన శక్తి, మానవ వనరుల మార్పిడి ఉన్నాయి. జపాన్ పెట్టుబడుల సునామీ భారతదేశాన్ని తాకబోతోంది. రెండు దేశాలు తమ ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకున్నాయి. భారత్‌జపాన్ మధ్య అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాల ప్రకారం, జపాన్ భారతదేశంలో 10 బిలియన్ యెన్లకు పైగా అంటే సుమారు రూ. 5,99,354 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ పెట్టుబడి అనేక రంగాలలో ఉంటుంది. వీటిలో పరిశ్రమ, స్వచ్ఛమైన శక్తి, మానవ వనరుల మార్పిడి ఉన్నాయి. భారతదేశం ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. జపాన్ పెట్టుబడి పెరగడం భారతదేశ సామర్థ్యంపై విశ్వాసానికి సంకేతం. ప్రపంచాన్ని బెదిరించే తప్పు చేయకూడదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇది సందేశం. అమెరికాకు ఎగుమతుల నష్టాన్ని భర్తీ చేసుకునేందుకు భారతదేశం ఇతర దేశాలతో కీలక ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. ఈ క్రమంలోనే శుక్రవారం(ఆగస్టు 29) భారతదేశంలో ఒక దశాబ్దంలో 10 వేల బిలియన్ యెన్లను పెట్టుబడి పెట్టాలని జపాన్ లక్ష్యంగా పెట్టుకుంది. కీలకమైన ఖనిజాలు, రక్షణ, సాంకేతికత వంటి అనేక కీలక రంగాలలో సహకారాన్ని పెంచడానికి రెండు వైపులా ఒక ప్రధాన రూట్‌మ్యాప్ సిద్ధం చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే భారతదేశంజపాన్ మధ్య ఖనిజ వనరులపై కీలక సహకార ఒప్పందం కుదరడంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జపాన్‌లో 15వ భారతదేశంజపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో జపాన్ ప్రధాన మంత్రి షిగేరు ఇషిబాతో భేటీ కావడం గొప్ప మైలురాయి అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్యం, రవాణా రంగాల్లో భాగస్వామ్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ, కీలకమైన ఖనిజాలు, అరుదైన భూమి అంశాలు వంటి బహుళ రంగాలలో సహకరించుకోవడానికి రెండు దేశాల ప్రధాన మంత్రులు కట్టుబడి ఉన్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.





ముఖ్యంగా ఖనిజ వనరుల రంగంలో జపాన్ ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం పరిశ్రమల మంత్రిత్వ శాఖతో భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ సహకార ఒప్పందం కుదరడం సంతోషించదగ్గ విషయం అన్నారు కిషన్ రెడ్డి. భారత ప్రభుత్వం నిరంతర ప్రయత్నాలలో ఇది భాగం అన్నారు. ఇది మన ఇంధన భద్రత, జాతీయ భద్రత, ఆహార భద్రతా లక్ష్యాలను సాధించడమే కాకుండా నికర సున్నా ఉద్గార లక్ష్యాలను సాధించడానికి అవసరమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. భారతదేశం వనరులు అధికంగా ఉన్న దేశాలలో కీలకమైన ఖనిజాల కోసం అన్వేషణ ప్రారంభించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. మైనింగ్, ప్రాసెసింగ్ రంగాల్లో ఉమ్మడి పెట్టుబడులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం విధానాలు, నిబంధనలు, కీలకమైన ఖనిజ ప్రాజెక్టుల ఉమ్మడి అభివృద్ధి, మైనింగ్ వేలం, స్థిరమైన లోతైన సముద్ర మైనింగ్, ఖనిజ వెలికితీత, ప్రాసెసింగ్, కీలకమైన ఖనిజాల నిల్వ కోసం ప్రయత్నాలలో ఇతర సంబంధిత సమాచారంతో సహా ఖనిజ వనరులపై రెండు దేశాల మధ్య సమాచార మార్పిడి జరుగనుంది. అదనంగా, రెండు దేశాల మధ్య పరస్పరం లిఖితపూర్వకంగా అంగీకరించిన ఏవైనా ఇతర రకాల సహకారాన్ని కూడా అనుసరించడం జరుగుతుందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

# ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉర్జిత్ పటేల్

అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ)గా ఆర్బీఐ మాజీ గవర్నర్ ఉర్జిత్ పటేల్ నియమితులయ్యారు. కె సుబ్రమణియన్ స్థానంలో నియమితులైన ఆయన భారత్‌తో పాటు పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంకలకు ప్రాతినిధ్యం వహిస్తారని ఐఎంఎఫ్ వర్గాలు వెల్లడిరచాయి. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి అర్థ శాస్త్రంలో డిగ్రీ, ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఎంఫిల్, యేల్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో పీహెచ్‌డీ చేసిన పటేల్ 1990వ దశకం ప్రారంభంలో ఐఎంఎఫ్‌లో పని చేశారు. 2016 సెప్టెంబర్‌లో రఘురామ్ రాజన్ స్థానంలో ఉర్జిత్ ఆర్బీఐ 24వ గవర్నర్‌గా నియమితులయ్యారు. సెంట్రల్ బ్యాంక్ స్వయం ప్రతిపత్తి, మిగులు నిల్వలకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వంతో బహిరంగ వివాదం తలెత్తడంతో వ్యక్తిగత కారణాలను చూపుతూ 2018 డిసెంబరులో ఆయన రాజీనామా చేశారు. కాగా.. ఐఎంఎఫ్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉర్జిత్ నియామకానికి కేంద్రం ఆమోదం తెలపడం విశేషం.



# ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో అదిరే ఆఫర్లు..
# ఈ ఫోన్లపై సూపర్ డిస్కౌంట్స్..

ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ సేల్‌లో శామ్‌సంగ్, యాపిల్, రియల్ మీ వంటి మొదలైన బ్రాండ్‌ల నుండి ఫోన్‌లను అతి తక్కువ ధరలకే కొనుగోలు చేయవచ్చు. అలాగే ఈసారి ఐఫోన్ 16 పై భారీ డిస్కౌంట్ ఉండనుంది. ప్రముఖ ఈకామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్ అతిపెద్ద పండుగ సీజన్ సేల్ అయిన బిగ్ బిలియన్ డేస్‌ను త్వరలో ప్రారంభించనుంది. ఈ సేల్ గురించి కంపెనీ అధికారికంగా ప్రకటించింది. గతంలో మాదిరేగానే ఈసారి కూడా స్మార్ట్‌ఫోన్‌లు, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్ వంటి ఉత్పత్తులపై భారీ తగ్గింపులు లభించనున్నాయి. ముఖ్యంగా శామ్‌సంగ్, ఆపిల్, మోటరోలా, రియల్‌మీ వంటి ప్రముఖ బ్రాండ్‌ల ఉత్పత్తులపై కళ్లుచెదిరే ఆఫర్లు ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ సేల్ కోసం ఫ్లిప్‌కార్ట్ ఒక




ప్రత్యేక మైక్రోసైట్‌ను కూడా సిద్ధం చేసింది. ఈ సంవత్సరం సేల్‌ను గతేడాది కంటే పెద్ద ఎత్తున నిర్వహించాలని కంపెనీ భావిస్తున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం ఏ ఉత్పత్తులపై ఎంత డిస్కౌంట్ ఉంటుంది అనే వివరాలను ఫ్లిప్‌కార్ట్ వెల్లడిరచలేదు. ఈ సేల్ సాధారణంగా ప్రతి సంవత్సరం దసరా, దీపావళి పండుగ సమయాల్లో జరుగుతుంది. ఈ సేల్‌లో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. ఆపిల్ ఐఫోన్‌లపై లభించే ఆఫర్లు. ఈ సంవత్సరం విడుదలైన ఐఫోన్ 16 సిరీస్ ధర భారీగా తగ్గుతుందని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఐఫోన్ 16 బేసిక్ వేరియంట్‌ను రూ. 49,999కి కొనుగోలు చేయవచ్చని ట్విట్టర్, రెడ్డిట్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఐఫోన్ 15, ఐఫోన్ 14 సిరీస్‌ల స్టాక్‌ను క్లియర్ చేయడానికి కూడా మంచి ఆఫర్లను ప్రకటించే అవకాశం ఉంది. అలాగే ఈ సంవత్సరం ప్రారంభంలో విడుదలైన శామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25 సిరీస్పై కూడా భారీ తగ్గింపులు అందుబాటులో ఉంటాయి. అంతేకాకుండా భవిష్యత్తులో విడుదల కానున్న శామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25 ఎఫ్ఈ మోడల్‌ను కూడా ఈ సేల్‌లో మంచి ధరకు కొనుగోలు చేయవచ్చని నివేదికలు చెబుతున్నాయి.

# అమెజాన్ ప్రైమ్ ఫ్లిప్‌కార్ట్ బ్లాక్ మెంబర్‌షిప్ ?

పండగ సీజన్‌కు ఇకామర్స్ సంస్థలు సిద్ధమవుతున్నాయి. ప్రతియేడులానే ఈసారి కూడా అమెజాన్‌లో గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్స్, ఫ్లిప్‌కార్ట్‌లో బిగ్‌బిలియన్ డేస్ సేల్స్ పేరుతో ముందుకురానున్నాయి. ఇలాంటి సమయాల్లో ప్రీమియం సబ్‌స్క్రైబర్లకు ఒకరోజు ముందుగానే సేల్‌లో పాల్గొనే అవకాశం లభిస్తుంటుంది. ఈక్రమంలోనే అమెజాన్ ప్రైమ్‌కు పోటీగా ఫ్లిప్‌కార్ట్ ఇటీవల బ్లాక్ మెంబర్‌షిప్‌ను ప్రవేశపెట్టింది.

అమెజాన్ ప్రైమ్‌కు యూజర్లు నెలవారీ సబ్‌స్క్రిప్షన్ అయితే రూ.299, త్రైమాసికానికి రూ.599, ఏడాదికి రూ.1,499 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. వీటితో పాటు ప్రైమ్‌లైట్ ధర రూ.799, రూ.399కి ప్రైమ్ షాపింగ్ ఎడిషన్ అందుబాటులో ఉన్నాయి. ఫ్లిప్‌కార్ట్ బ్లాక్ మెంబర్‌షిప్ కేవలం ఏడాది ప్లాన్ కింద మాత్రమే లభిస్తోంది. వాస్తవానికి దీని ధర రూ.1,499 కాగా.. ఈనెలాఖరు వరకు రూ.990కే అందుబాటులో ఉంటుంది. ఒకసారి సబ్‌స్క్రిప్షన్ కొనుగోలు తీసుకున్నాక రీఫండ్ ఆప్షన్ ఉండదు. అమెజాన్ ప్రైమ్ ప్రధానంగా ఫాస్ట్ డెలివరీపై దృష్టిపెడుతుంది. ఫ్రీ వన్‌డే, సేమ్ డే డెలివరీలు, ప్రత్యేక ప్రైమ్ డే ఆఫర్లు, లైటినింగ్ డీల్స్‌తో పాటు సేల్ సమయంలో ప్రైమ్ మెంబర్లకు ముందుగా యాక్సెస్ లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్ బ్లాక్ మాత్రం క్యాష్‌బ్యాక్, రివార్డ్‌లపై దృష్టిపెడుతోంది. ప్రతి కొనుగోలుపై 5 శాతం సూపర్‌కాయిన్స్ క్యాష్‌బ్యాక్ (నెలకు గరిష్ఠంగా 800 సూపర్‌కాయిన్స్ వరకు) అందిస్తోంది. అదనంగా బ్లాక్ డీల్స్‌లో ప్రత్యేక డిస్కౌంట్లు, ప్రీమియం ఎలక్ట్రానిక్స్‌పై ఆఫర్లు, బ్లాక్ మెంబర్లకు ముందుగా యాక్సెస్ వంటివి అందిస్తోంది. ముఖ్యంగా క్లియర్‌ట్రిప్, ఫ్లిప్‌కార్ట్ ట్రావెల్ ద్వారా విమాన టికెట్ల రద్దు లేదా రీషెడ్యూల్‌ను కేవలం రూ.1కే చేసుకొనే సదుపాయం కల్పిస్తోంది. అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్‌లో షాపింగ్ ప్రయోజనాలతోపాటు ప్రైమ్ వీడియో ఉచితంగా లభిస్తుంది. ఇందులో భారతీయ, అంతర్జాతీయ కంటెంట్,




ప్రైమ్ మ్యూజిక్, ప్రైమ్ రీడిరగ్ (ఇబుక్స్, మ్యాగజైన్లు), ప్రైమ్ గేమింగ్ వంటి లభిస్తాయి. ఫ్లిప్‌కార్ట్ బ్లాక్ మెంబర్‌షిప్‌లో ఏడాది పాటు రూ.1,490 విలువ గల యూట్యూబ్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా లభిస్తుంది. దీంతో యూట్యూబ్‌ను యాడ్స్ లేకుండా వీక్షించొచ్చు. బ్యాక్‌గ్రౌండ్ ప్లే ఆప్షన్ ద్వారా ఆడియో మాత్రమే వినొచ్చు. ఆఫ్‌లైన్ డౌన్‌లోడ్లు, యూట్యూబ్ మ్యూజిక్ వంటి ప్రయోజనాలు లభిస్తాయి.

# వచ్చే ఏడాది జియో ఐపీఓ

అందరూ ఎదురుచూస్తున్న, భారత చరిత్రలోనే అతిపెద్ద ఐపీఓగా చెబుతున్న రిలయన్స్ జియో పబ్లిక్ ఇష్యూ వచ్చే ఏడాది ప్రథమార్థంలోనే రానుందని రిలయన్స్ ఇండస్ట్రీస్(ఆర్ఐఎల్) అధిపతి ముకేశ్ అంబానీ స్పష్టం చేశారు. ఐపీఓ కోసం జియో అన్ని విధాలా సిద్ధమవుతోందన్నారు. ఇన్వెస్టర్లకు ఇది అత్యంత ఆకర్షణీయ అవకాశంగా ఉండగలదని శుక్రవారం జరిగిన ఆర్ఐఎల్ వార్షిక సమావేశంలో పేర్కొన్నారు. 2027 కల్లా ఎబిటాను 2022 నాటి రూ.1.25 లక్షల కోట్ల నుంచి రెట్టింపు చేస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రూప్‌నకు సంబంధించిన పలు అంశాలను వాటాదార్లతో పంచుకున్నారు. మెటా, గూగుల్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యంతో ఏఐ అనుబంధ సంస్థ ‘రిలయన్స్ ఇంటలిజెన్స్’ను ఏర్పాటు చేయనున్నట్లు ముకేశ్ ప్రకటించారు. ప్రతీ ఒక్కరికీ, ప్రతీ చోటకు ఏఐని అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కంపెనీ ఏఐ రెడీ డేటా సెంటర్లను గిగావాట్ పరిమాణంలో నిర్మించనుందని తెలిపారు. భారత్‌కు తదుపరి తరం ఏఐ మౌలిక వసతులను, ఏఐ సేవలను, ఏఐ నిపుణులను అందించడమే రిలయన్స్ ఇంటలిజెన్స్ లక్ష్యాలని స్పష్టం చేశారు. ఆర్ఐఎల్, మెటా కలిసి రూ.855 కోట్ల ప్రాథమిక పెట్టుబడులతో ఒక ఏఐ సంయుక్త సంస్థ(70:30)ను ఏర్పాటు చేయనున్నారు. ఏఐ రెడీ డేటా సెంటర్లను ఏర్పాటు చేయడానికి గూగుల్‌తోనూ ఆర్ఐఎల్ భాగస్వామ్యం కుదుర్చుకుంది. 50 కోట్లకు పైగా వినియోగదారులున్న జియోలో ఎంత మేర వాటా విక్రయం ఉంటుందన్నదనీ ముకేశ్ వెల్లడిరచనప్పటికీ 10% వాటా అమ్మవచ్చన్న వార్తలున్నాయి. ఆర్ఐఎల్‌కు ప్రస్తుతం జియోప్లాట్‌ఫామ్స్‌లో 66.3% వాటా ఉండగా, ఫేస్‌బుక్‌కు 10%, గూగుల్‌కు 7.7% వాటాలున్నాయి. జియో విలువ 136154 బి. డాలర్లుగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఐపీఓకు వచ్చాక ప్రపంచంలోనే అతి పెద్ద ఆరో టెలికాం కంపెనీగా మారే అవకాశం ఉంది. 2019లో తొలిసారిగా జియో ఐపీఓ గురించి ముకేశ్ ప్రస్తావించారు. 2030 కల్లా 5జీ నుంచి 6జీకి వినియోగదార్లను తీసుకెళతామన్నారు. స్వచ్ఛ ఇంధన వ్యాపారంలో కంపెనీ దూకుడుగా వ్యవహరించనుంది. 2026లో ఒక మెగా బ్యాటరీ గిగా ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనుంది. ఏటా 40 జీడబ్ల్యూహెచ్ సామర్థ్యం నుంచి 100 జీడబ్ల్యూహెచ్‌కు విస్తరిస్తామని ముకేశ్ అన్నారు. వచ్చే ఏడాది చివరకు ఒక ఎలక్ట్రోలైజర్ గిగా ఫ్యాక్టరీ కార్యకలాపాలూ ప్రారంభమవుతాయన్నారు. సింగపూర్ పరిమాణంతో పోలిస్తే మూడిరతలుండే ఒక సౌర విద్యుత్ ప్రాజెక్టునూ తీసుకురానున్నారు. 2032 కల్లా 3 మిలియన్ టన్నుల హరిత హైడ్రోజన్ సామర్థ్యాన్ని లక్ష్యంగా కంపెనీ పెట్టుకుంది. సౌర, బ్యాటరీ స్టోరేజీ, హైడ్రోజన్.. ఇలా స్వచ్ఛ ఇంధన వ్యవస్థనంతా ఒక గొడుగు కిందకు తీసుకురానున్నట్లు ముకేశ్ తెలిపారు. జామ్ నగర్‌ను ‘కొత్త రిలయన్స్, సరికొత్త భారత్’కు ముఖచిత్రంగా మారుస్తామన్నారు.



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ప్రపంచ శాంతి, స్థిరత్వమే ముఖ్యం



ప్రపంచ శాంతి, స్థిరత్వానికి భారత్‌జపాన్ మధ్య సంబంధాలు చాలా కీలకమని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. శుక్రవారం టోక్యోలో భారత్‌జపాన్ జాయింట్ ఎకనామిక్ ఫోరంలో మోడీ ప్రసంగించారు. జపాన్ సాంకేతికత, భారత్ ప్రతిభ ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహిస్తాయని ప్రధాని విశ్వాసం వ్యక్తం చేశారు. భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని, భారత్ రాజకీయ ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వంటి అంశాల కారణంగా ప్రపంచ పెట్టుబడి గమ్యస్థానంగా మారిందని మోడీ చెప్పారు. జపాన్ కంపెనీలు భారత్‌లో 40 బిలియన్ల డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని తెలిపారు. 2047 నాటికి భారత్ 100 గిగావాట్ల అణువిద్యుత్‌ను లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. జపాన్‌లో రెండు రోజుల పర్యటన కోసం చేరుకున్నారు. ముందుగా స్పీకర్ ఫుకుషిరో నుకాగా, జపాన్ పార్లమెంట్ సభ్యుల బృందంతో భేటీఅయ్యారు. భారత్‌జపాన్ మధ్య స్నేహపూర్వక సంబంధాలపై చర్చించారు. జపాన్ మాజీ ప్రధానులు యోషిహిదే సుగా, ఫ్యూమియో కిషిడాలతో మోడీ సమావేశమయ్యారు. టోక్యోలోని ప్రవాస భారతీయులను మోడీ కలుసుకున్నారు. ప్రవాస భారతీయుల ఆప్యాయత ఎంతోగానో కదలించిందని, జపాన్ సమాజానికి తోడ్పడుతూనే భారత సాంస్కృతిక మూలాలను కాపాడుకోవడంలో ప్రవాస భారతీయుల నిబద్ధత ప్రశంసనీయమని అన్నారు.

# ‘రామసేతు’పై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు



‘రామసేతు’ను జాతీయ వారసత్వ స్మారక చిహ్నంగా ప్రకటించాలని కోరుతూ ఇదివరలో కేంద్ర మాజీ మంత్రి సుబ్రమణ్యస్వామి దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణచేపట్టింది. దీనిపై స్పందన తెలుపమని కోరతూ కేంద్రానికి నోటీసులు జారీచేసింది. రామసేతుకు సకాలంలో జాతీయ స్మారక హోదానివ్వాలని, జియోలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఆర్కియాలసికల్ సర్వే ఆఫ్ ఇండియాతో సర్వే చేయించాలని గతంలో సుబ్రమణ్యస్వామి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా విచారణ చేపట్టారు. కాగా సుబ్రమణ్య స్వామి తరఫున సీనియర్ న్యాయవాది విభా మఖిజా వాదలను వినిపించారు. రామసేతు ప్రదేశం పలువురి నమ్మకాలతో ముడిపడి ఉందని, మరోవైపు ‘సేతు సముద్రం షిప్ ఛానెల్ ప్రాజెక్ట్’ కోసం ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంపిక చేసుకోవాలని, తద్వారా రామసేతుకు ఇబ్బంది కలుగకుండా ఉంటుందని సుబ్రమణ్య స్వామి మరో పిటిషన్ కూడా వేశారు. ప్రస్తుతం అది సుప్రీంకోర్టులో పెండిరగ్‌లో ఉంది. రామసేతు స్మారక చిహ్నమా, కాదా? అనే విషయాన్ని తేల్చకుండా కేంద్రం ఏళ్ల తరబడి నాన్చుతోందని ఆయన తన పిటిషన్‌లో ఆక్షేపించారు. కాగా నాటి ధర్మాసనం దీనిపై కేంద్ర ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం నోటీసులు



న్యూఢిల్లీ: బంజారా, లంబాడా, సుగాలీల ఎస్టీ హోదాను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై సమాధానం ఇవ్వాలని ఆదేశాల్లో పేర్కొంది. ఈ మూడు వర్గాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కోరుతూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మరికొందరు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి, అల్లంకి రమేశ్ ఈ ఏడాది జూలై 24న పిటిషన్ దాఖలు చేశారు. బంజారా, లంబాడాలు, సుగాలీలు గిరిజనులు కాదని, 1976 వరకు ఉమ్మడి ఏపీలోని తెలంగాణ జిల్లాల్లో వారిని ఎస్టీలుగా పరిగణించలేదని, ఇతర రాష్ట్రాల నుంచి వారు తెలంగాణకు వలస వచ్చి అక్కడి అసలైన గిరిజనులకు ఉద్దేశించిన హక్కులను కొల్లగొట్టారని పిటిషన్‌లో పేర్కొన్నారు. అంతకు ముందు వారు బీసీ జాబితాలో ఉన్నారని గుర్తుచేశారు. హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన సందర్భంలో ఆంధ్రా ప్రాంతం మద్రాసు రాష్ట్రంలో ఉందని, ఆ సమయంలో లంబాడా, సుగాలీలను ఆంధ్రా ప్రాంతంలో ఎస్టీలుగా గుర్తించారని, కానీ హైదరాబాద్ స్టేట్‌లో కాదని స్పష్టం చేశారు. కాసు బ్రహ్మానందం రెడ్డి కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో ఏదైనా ఒక రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో ఒక కులానికి చెందిన వారు ఎస్టీలు, మరికొన్ని జిల్లాల్లో బీసీలుగా ఉండడం సరికాదని అభిప్రాయపడ్డారని అందువల్లే ఆ మూడు కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇప్పుడు తెలంగాణ, ఏపీలు రెండు రాష్ట్రాలుగా విడిపోవడంతో తెలంగాణలో వారిని తిరిగి బీసీ సామాజిక వర్గంలో చేర్చాలని ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో అభ్యర్థించారు. ఈ పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ జె.కె మహేశ్వరి, జస్టిస్ విజరు బిష్ణోరులతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాదులు గతంలో మాదిరిగా వారిని ఎస్టీ జాబితాలో చేర్చడం ఆర్టికల్ 342కు వ్యతిరేకమని వాదనలు వినిపించారు. ఈ వర్గాలు విద్యా, ఆర్థిక అంశాల్లో ఎస్టీ జాబితాల్లోని ఇతర వర్గాల కంటే అభివృద్ధి చెందారని బెంచ్ దృష్టికి తీసుకెళ్లారు. తద్వారా నిజమైన ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందని వాదనలు వినిపించారు. ఈ వాదనలను పరిగణలోకి తీసుకొన్న ధర్మాసనం సమాధానం ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 9 కి వాయిదా వేసింది.

## కొండచరియలు విరిగిపడి 10 మంది మృతి

జమ్ము కశ్మీర్ రాష్ట్రం రియాసి, రాంబాన్ జిల్లా రాజ్ గఢ్ లో మేఘం విస్ఫోటనం జరిగింది. భారీ వర్షాలు కువడంతో వరదలు ముంచెత్తాయి. మహోర్ ప్రాంతంలోని బద్దర్ గ్రామంలో కొండచరియలు భవనంపై విరిగిపడడడంతో 10 మంది మృతి చెందారు. నజీర్ అహ్మద్ ఇంటిపై కొండచరియలు విరిగిపడడంతో ఆయన భార్య, ఐదుగురు పిల్లలు చనిపోయారు. ఎన్ డిఆర్‌ఎఫ్ బృందాలు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడిన వారిని వివిధ ఆస్పత్రులకు తరలించారు. కొండచరియలను తొలగించి మృతదేహాలను బయటకు తీస్తున్నారు. రాంబన్ జిల్లా రాజ్‌గ్రా గ్రామంలో క్లౌడ్ బరస్ట్ జరగడంతో వరదలు ముంచెత్తాయి. వరదలలో గ్రామంతో పాటు పాఠశాల మునిగిపోవడంతో ఐదుగురు మృతి చెందగా పలువురు గల్లంతయ్యారు. మృతులు ఓం రాజ్, విద్యా దేవి, ద్వారకానాథ్, మరొక వ్యక్తిగా గుర్తించారు. గల్లంతైన వారి కోసం సహాయక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి.

## రోగులను పరీక్షిస్తుండగా గుండెపోటు..

**కార్డియాక్ సర్జన్ మృతి**

హృద్రోగ బాధితులకు చికిత్స చేసి ప్రాణాలు కాపాడే వైద్యుడు అదే గుండె పోటుతో మరణించాడు. ఆసుపత్రిలో రోగులను పరీక్షిస్తూ ఒక్కసారిగా కుప్పకూలాడు. ఆయనను కాపాడేందుకు తోటి వైద్యులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. తమిళనాడులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో సేవలందిస్తున్న యువ వైద్యుడు బుధవారం రాత్రి కన్నుమూశాడు. ఓ కార్డియాక్ సర్జన్ గుండెపోటుతో చనిపోవడంపై వైద్యవర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వివరాల్లోకి వెళితే.. చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో డాక్టర్ గ్రాడ్లిన్ రాయ్ (39) కార్డియాక్ సర్జన్ గా సేవలందిస్తున్నారు. బుధవారం రాత్రి ఆసుపత్రిలో విధుల్లో ఉన్నారు. హృద్రోగ వార్డులోని పేషెంట్లను పరీక్షిస్తుండగా రాయ్ గుండెపోటుకు గురయ్యారు. అకస్మాత్తుగా కుప్పకూలిన డాక్టర్ రాయ్‌ను వెంటనే ఐసీయూకు తరలించి చికిత్స అందించినా ఫలితం లేకపోయిందని.. గ్రాడ్లిన్ రాయ్ ప్రాణాలు కోల్పోయారని ఆసుపత్రి అధికారులు తెలిపారు. హృద్రోగాలపై పూర్తి అవగాహన కలిగిన కార్డియాక్ సర్జన్ అదే గుండెపోటుతో మరణించడంపై వైద్య వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. గ్రాడ్లిన్ రాయ్‌కు ఎలాంటి అనారోగ్య సమస్యలు కూడా లేవని ఆయన సహచర వైద్యుడు సుధీర్ కుమార్ పేర్కొన్నారు. వైద్యులు రోజుకు 1218 గంటలు పనిచేయాల్సి వస్తుందని, అందువల్ల వారిపై ఒత్తిడి అధికంగా ఉంటుందని అన్నారు. రాయ్ మరణానికి ఇదే కారణమై ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు.

## అమిత్‌షా తల నరికి టేబుల్‌పై పెట్టాలి



తన వ్యాఖ్యలతో తరచూ వివాదాస్పదమవుతున్న తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా మరోసారి వివాదం రేపారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ‘అమిత్‌షా తలనరికి టేబుల్ మీద పెట్టాలి’ అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు తాజాగా రాజకీయ దుమారం రేపుతున్నాయి. పశ్చిమబెంగాల్ లోకి బంగ్లా అక్రమ వలసదారుల ప్రవేశం గురించి మీడియా ప్రశ్నించినప్పుడు ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భారతదేశ సరిహద్దులకు రక్షణ లేకపోతే వందలాది మంది చొరబాటుదారులు లోపలకు అడుగుపెట్టి మన మహిళలను అగౌరవపరుస్తూ మన భూములను లాక్కుంటుంటే మనం అమిత్‌షా తల నరికి టేబిల్‌పై పెట్టాలి. అదీ మన బాధ్యత.అని మహువా మొయిత్రా అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎర్రకోట నుంచి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో చొరబాటుదారుల వల్ల జనాభాలో మార్పులు వస్తున్నాయని చెప్పారని, అప్పుడు ముందువరుసలో ఉన్న అమిత్‌షా నవ్వుతూ చప్పట్లు కొట్టారని ఆమె అన్నారు. సరిహద్దుల వెంబడి బిఎస్‌ఎఫ్ ఉన్నప్పటికీ చొరబాట్లు ఎలా కొనసాగుతున్నాయని ఆమె ప్రశ్నించారు. పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల్లో అక్రమ వలసలకు కేంద్ర నాయకత్వమే కారణమంటూ విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ భగ్గుమంది. విద్వేషంతో విషం చిమ్మేలా ఆమె వ్యాఖ్యలు ఉన్నాయని బీజేపీ నేత ప్రదీప్ భండారి మండిపడ్డారు. ఆమె వ్యాఖ్యలు ఏమాత్రం హుందాగా లేవన్నారు. మమతా బెనర్జీ టీఎంసీ నిర్దేశకత్వంలో ఆమె ఇంత దిగజారుడు వ్యాఖ్యలకు పాల్పడ్డారని ఆరోపించారు.



## గాజా ప్రమాదకరమైన యుద్ధ ప్రాంతం

గాజా నగరాన్ని ‘ప్రమాదకరమైన యుద్ధ ప్రాంతం’గా ఇజ్రాయిల్ మిలటరీ శుక్రవారం ప్రకటించింది. మానవతా సాయాన్ని తీసుకెళ్ళే ట్రక్కులను అనుమతించేందుకు గానూ మధ్యాహ్నం పూట కాల్పులకు విరామం ఇవ్వడాన్ని ఇకపై నిలిపివేస్తున్నట్లు తెలిపింది. ఆహారం, ఇతర సహాయం అనుమతించేందుకై ఉదయం 10గంటల నుండి రాత్రి గంటల వరకు గాజా, డేర్ అల్ బాలా%ప%ష, మౌవసి తదితర ప్రాంతాల్లో ఇజ్రాయిల్ దాడులను నిలిపివేసేది ఈ ప్రాంతాల్లో వేలాదిమంది నిర్వాసితులు తల దాచుకున్నారు. అయితే గాజాలో తన దాడులను మరింత విస్తరించేందుకు ఇజ్రాయిల్ సన్నద్ధమవుతోంది. కీలకమైన ప్రాంతాల్లో ఇప్పటికే దాడులు మొదలయ్యాయి. వేలాదిమంది రిజర్విస్టలను కూడా రంగంలోకి దించింది. అయితే తాజాగా దాడులను మరింత ఉధృతం చేసినట్లైతే గాజాలో పరిస్థితులు అదుపు తప్పుతాయని ఐక్యరాజ్య సమితి ఇప్పటికే హెచ్చరించింది. ఇజ్రాయిల్ ఆర్మీ వైఖరితో ఇప్పటికే ఆహార డెలివరీలకు సవాళ్ళు ఎదురయ్యాయని నార్వే శరణార్థ మండలి ప్రకటించింది. గాజాలో ఆహార సరఫరాలను సమన్వయం చేసే సహాయక గ్రూపుల సంకీర్ణ సంస్థ ఇది. గతంలో ఎన్నడూ లేని రీతిలో విపరీతమైన ఆంక్షలను, కట్టుబాట్లను ఎదుర్కొంటున్నామని ఆ సంస్థ ప్రతినిధి షాయినా లౌ శుక్రవారం చెప్పారు. ఉధృతమైన మిలటరీ కార్యకలాపాల వల్ల తమ కార్యకలాపాలు మరింత దెబ్బ తింటున్నాయని చెప్పారు. విస్తరించిన సైనిక చర్యలో భాగంగా ఆర్మీ దాడులు కూడా మొదలుపెట్టినట్లు మిలటరీ ప్రతినిధి ఆదారీ శుక్రవారం ఎక్స్ పోస్టులో తెలిపారు. ''ఇక వేచి వుండేదిలేదు. ప్రాథమిక కార్యకలాపాలు ఆరంభమయ్యాయి.'' అని ప్రకటించారు. నగర శివార్లలో ప్రస్తుతం దాడులు ఉధృతంగాకొనసాగుతున్నాయన్నారు.



## ప్రధాని షినవత్రాకు ఉద్వాసన

నైతిక ప్రవర్తన ఉల్లంఘనలకు పాల్పడినందున ప్రధాని పెటోంగ్ టార్న్ షినవత్రాను ఆ పదవి నుంచి తొలగిస్తున్నట్లు థాయ్‌లాండ్ రాజ్యాంగ న్యాయస్థానం శుక్రవారం వెల్లడిరచింది. అతిపిన్న వయసులోనే ప్రధాని అయిన షినవత్రా అధికారం చేపట్టిన ఏడాదికే ఆమె పదవిని కోల్పోవాల్సి వచ్చింది. కోర్టు తీర్పు పార్లమెంట్ ద్వారా కొత్త ప్రధాని ఎన్నికకు మార్గం సుగమం చేస్తుంది. జూన్ నెలలో లీకైన ఫోన్‌కాల్‌లో ఆమె కంబోడియా మాజీ నేత హున్‌సేన్‌ను వేడుకుంటున్నట్లు ఉందని, కంబోడియాకు అనుకూలంగా వ్యవహరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు నిర్ధారణ అయిందని ధర్మాసనం పేర్కొంది. దీన్ని నైతిక ప్రవర్తన ఉల్లంఘనగా వ్యాఖ్యానించింది. ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదం నెలకొన్న సమయంలో ఆమె ఫోన్‌కాల్ చేశారని పేర్కొంది. షినవత్రా తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం దేశ ప్రయోజనాలను పణంగా పెట్టారని, దేశ ఖ్యాతిని దెబ్బతీశారని, దీంతో ప్రజల విశ్వాసం కోల్పోయారని కోర్టు తీర్పు చెప్పింది. కొత్త ప్రధాని ఎన్నికయ్యే వరకూ డిప్యూటీ ప్రీమియర్ ఫుమ్తామ్ వెచాయుచారు బాధ్యతలు నిర్వహిస్తారు.



## యూఎస్ అధ్యక్ష బాధ్యతలకు తాను సిద్ధమే

కొన్ని రోజులుగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో వాన్స్ కీలక వ్యాఖ్యలు చేశారు.అగ్రరాజ్యం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలో విపత్కర పరిస్థితులు సంభవిస్తే అధ్యక్ష బాధ్యతలు స్వీకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని వెల్లడిరచారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంగా, ఉత్సాహంగా కనిపిస్తున్నారు.. ఆయనతో కలిసి పని చేసే వారిలో చాలా మంది ఆయన కంటే చిన్నవాళ్లే ఉన్నారు.. కానీ, వారందరి కంటే చివరిగా నిద్ర పోయేది, ఉదయాన్నే మొదట నిద్ర లేచేది అధ్యక్షుడేనని పేర్కొన్నాడు. కొన్ని సార్లు భయంకరమైన విషాదాలు జరుగుతాయి.. వాటన్నింటినీ దాటుకొని.. ట్రంప్ మిగిలిన తన పదవీ కాలాన్ని పూర్తి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. అమెరికన్లకు ట్రంప్ మంచి చేస్తారన్న నమ్మకం ఉంది.. ఒకవేళ ఏదైనా అనుకొని సంఘటన జరిగితే.. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టేందుకు నేను సిద్ధంగా ఉన్నానని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలిపారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in